క్లుప్తంగా

బుద్ధుడి బోధనలు అనుసరించాలి



శోభాయాత్ర నిర్వహిస్తున్న బుద్ధ భక్తులు

ఇంద్రవెల్లి: బుద్ధుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పూజ్య బంతే జీవక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మిలింద్ నగర్ త్రీరత్న బుద్ధ విహార్‌లో నిర్వహించిన వర్షవాస్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మిలింద్‌నగర్ నుంచి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, వాగ్మరే కామ్‌రాజ్ మస్కే రాజువర్ధన్, సునీల్, శివాజీ పవార్, బుద్ధ భక్తులు పాల్గొన్నారు.

'మోదీ గుజరాత్ పీఎంగానే వ్యవహరిస్తున్నారు'



మాట్లాడుతున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: దేశ ప్రధాని మోదీ గుజరాత్ పీఎంగానే వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పత్తి పంటలో ఆదిలాబాద్‌కు ఆసియాలోనే పేరుందని, కానీ ఇక్కడికంటే గుజరాత్ పత్తికి మద్దతు ధర ఎక్కువగా ఎందుకు ఉందని, దీనికి బీజేపీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ఆదిలాబాద్ పత్తికి డిమాండ్ ఉన్నా ఇక్కడ క్వింటాలుకు రూ.7,500 ప్రకటించి 8 నుంచి 12 శాతం మెలిక పెట్టి ధరలో కోత విధిస్తున్నారని ఆరోపించారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు చేతికి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన మద్దతు ధర కల్పించకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్, ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, పరమేశ్వర్, జగదీష్, సతీష్, రాజు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



తనిఖీ చేస్తున్న ప్రత్యేకాధికారి

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని మూడోవ అంగన్‌వాడీ కేంద్రాన్ని, 18వ నంబరు గల రేషన్ పంపిణీ కేంద్రాన్ని గురువారం మండల ప్రత్యేకాధికారి వాజిద్ అలీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యాన్ని పరిశీలించారు. ప్రజలకు, అంగన్‌వాడీ కేంద్రంలో నాణ్యమైన బియ్యాన్ని అందిస్తామన్నారు. బియ్యాన్ని పక్కదారి పట్టించవద్దని తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ త్రియంబక్, తదితరులున్నారు.

పోలీసు ఉద్యోగం వదిలి.. ఉపాధ్యాయ వృత్తిలోకి..



హెచ్‌ఎంకు రిపోర్టు చేస్తున్న జితేందర్

నేరడిగొండ: ఇటీవల నిర్వహించిన డీఎస్సీలో నేరడిగొండ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బానోత్ జితేందర్ ఎస్జీటీగా ఉద్యోగం సాధించాడు. గతంలో పోలీసు ఉద్యోగం వచ్చినా అందులో చేరకుండా ఉపాధ్యాయ ఉద్యోగాన్ని ఎంచుకున్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధుల్లో చేరారు. ప్రధానోపాధ్యాయుడికి రిపోర్టు చేశాడు. యువత కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరాడు.

యువకుడి చొరవతో కదిలిన యంత్రాంగం

బోథ్: యువకుడి చొరవతో అధికార యంత్రాంగం కదిలింది. మండల కేంద్రంలోని పెద్దవాగుపై బ్రిడ్జిపై మూడున్నర నెలల క్రితం ఏర్పడిన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన గ్రామానికి చెందిన బోనగిరి కిరణ్ కుమార్ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాద్‌పై జిల్లా కలెక్టర్ ఆర్ అండ్‌బీ అధికారులను వివరణ కోరారు. బుధవారం ఆర్‌అండ్‌బీ ఈఈ నర్సయ్య 20 రోజుల్లో గుంతకు మరమ్మతులు చేయిస్తామని కలెక్టర్‌కు వివరణ పంపారు. ఫిర్యాదు చేసిన యువకుడికి ఫోన్‌లో ఈవిషయాన్ని ఈఈ నర్సయ్య తెలియజేశారు.

కుమురం భీంకు నివాళి



నార్నూర్: భీం విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బోథ్: నివాళులర్పిస్తున్న ఆదివాసీలు



ఇచ్చోడ: భీం వర్ధంతిలో పాల్గొన్న ఆదివాసీలు

- ఘనంగా భీం వర్ధంతి
- నివాళులర్పించిన ఆదివాసీలు, అధికారులు



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న ఆదివాసీలు

నార్నూర్: ఆదివాసీ గిరిజనుల హక్కుల కోసం నిజాం ప్రభువులతో పోరాటం చేసిన కుమురం భీం పోరాట యోధుడని ఐటీడీఏ పాలక మండలి డైరెక్టర్ మాడవి మాన్కు, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భీం భవన్ వద్ద భీం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రాథోడ్ ఉత్తం, ఫాక్స్ చైర్మన్ అడే సురేశ్, తొడసం నాగోరావు, షెక్ దాదేఅలీ, కొర్రెళ్ల మహేందర్, సయ్యద్‌ఖాశీం పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంతో పాటు సొనాల గ్రామంలో కుమురం భీం వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కుమురం భీం విగ్రహానికి తుడుం దెబ్బ బోథ్ డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశ్వర్, ఎస్సై ప్రవీణ్ కుమార్‌తో పాటు ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాజన్న, కనక అమృత్ రావ్, రాము, పంద్రం శంకర్, భీంరావ్ పాల్గొన్నారు.

తలమడుగు: జల్ జంగల్ జమీన్ కోసం పోరాడిన గిరిజనుల ముద్దుబిడ్డ కుమురం భీం వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భీం చిత్రపటానికి ఆదివాసీలు నివాళులర్పించారు. ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. కుమ్ర జ్ఞానేశ్వర్, దుర్వా, నీలగిరి అశోక్, కడే స్వామి, నల్ల పద్మకర్ రెడ్డి, గంగన్న, నరేందర్, గోడం ప్రభాకర్, లింగన్న పాల్గొన్నారు.

ఇచ్చోడ: జల్, జంగాల్, జమీన్ కోసం పోరాటం చేసి అసువులు బాసిన ఆదివాసీ పోరాట యోధుడు కుమురం భీం ఆశయాలను కొనసాగించాలని ఆదివాసీ నాయకులు కుమ్ర కోటేశ్, కొడప నగేశ్‌లు అన్నారు. గురువారం భీం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆత్రం మహేందర్, మాడావి భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

గుడిహత్నూర్: మాన్కాపూర్ రాజ్ గోండ్వాన రాయి సెంటర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద కుమురం భీం విగ్రహం వద్ద ఆదివాసీ నాయకులు ఘన నివాళులర్పించారు. భీం విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. భీం స్ఫూర్తితో ఆదివాసీ హక్కుల కోసం ఉద్యమిస్తామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగె బ్రహ్మానంద్, ఆదివాసీ సంఘాల నాయకులు కోవ దౌలత్‌రావ్ మోకాశి, ఉయిక లక్ష్మణ్, రాయిసిడం జంగు, భూమా పటేల్, కోవ భగవాన్, జాలింషా, నాగ్‌నాథ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: కుమురం భీం 84వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గోండ్‌గూడ నుంచి సంప్రదాయ వాయిద్యాలు వాయిస్తూ.. ర్యాలీగా కుమురం భీం విగ్రహం ఏర్పాటు స్థలానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి, జెండా ఆవిష్కరించారు. భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, లంకేష్, పూజరి చహకటి నాగోరావ్, ఆర్క ఖమ్ము, కనక తుకారం, కొట్నాక్ బారిక్‌రావ్ పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని కుమురం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో భీం చిత్రపటానికి పూలమాలలు వేసి ఎంపీడీవో రాజ్‌వీర్, ఎంపీవో లక్ష్మణ్‌లు నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఆత్రం గంగారాం, పెరుమండ్ల గంగాధర్, జుగ్నక్ సాంబన్న, భీంరావు, కొట్నాక్ కోటేశ్వర్, ఆత్రం లక్ష్మణ్ పాల్గొన్నారు.

భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్‌రూరల్: జల్‌జంగల్ జమీన్ కోసం ఆదివా సీల హక్కుల సాధనకై నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కుమురం భీం అని ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం ఉ ట్నూర్ మండలంలోని పెర్కగూడ గ్రామంలో అదే విధంగా కేబీ కాంప్లెక్స్‌లోని భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిజాం పాలన వ్యతిరేకంగా అటవీ హక్కుల సాధన కోసం నిరంతరం భీం పోరాడారని గుర్తు చేసుకున్నారు. ఆయన పోరా టాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తలమడుగులో..



నేరడిగొండలో..



ఇంద్రవెల్లి: పూలమాలలు వేస్తున్న ఆదివాసీలు

రేషన్‌బియ్యం కోసం నిరసన

- రెండు నెలలుగా సగం మందికి అందని వైనం
- ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు



షెట్‌పల్లిలో రేషన్ దుకాణం వద్ద నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

పెంబి: తమకు రెండు నెలలుగా రేషన్‌బియ్యం పంపిణీ చేయడం లేదని గురువారం మండలంలోని షెట్‌పల్లి రేషన్‌దుకాణం ఎదుట మూడు గ్రామాల వస్‌పెల్లి, రామ్‌గూడ, యాపలగూడ, షెట్‌పల్లి గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. గతంలో రేషన్‌బియ్యం సరిగా పంపిణీ చేయకపోవడంతో షెట్‌పల్లి డీలర్ మల్లేశ్‌ను రెవెన్యూ అధికారులు సస్పెండ్ చేసి వస్‌పెల్లి డీలర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో వస్‌పెల్లి డీలర్ వస్‌పెల్లి, షెట్‌పల్లి గ్రామాల్లోనే రేషన్‌బియ్యం పంపిణీ చేస్తున్నాడు. షెట్‌పల్లి రేషన్ దుకాణం పరిధిలో 355 మంది లబ్ధిదారులున్నారు. సెప్టెంబర్‌లో ప్రభుత్వం నుంచి 27 క్వింటాళ్ల బియ్యం తక్కువ రాకపోవడంతో 50శాతం మందికే రేషన్ బియ్యం పంపిణీ చేశారు. అక్టోబర్ నెలలో 75 క్వింటాళ్లకు గాను 38 క్వింటాళ్లు వచ్చినట్లు డీలర్ తెలిపారు. రెండు నెలలుగా తమకు పూర్తి రేషన్ బియ్యం ఇవ్వడం లేదని గిరిజనులు వాపోతున్నారు. దీనిపై తహసీల్దార్ లక్ష్మణ్‌ను 'సాక్షి' వివరణ కోరగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

థియేటర్ యాజమాన్యంపై ఆగ్రహం



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని భుక్తపూర్‌లో గల నటరాజ్ డీలక్స్ థియేటర్‌ను మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. థియేటర్‌లోని మరుగుదొడ్లు అపరిశుభ్రంగా, దుర్గంధంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ విక్రయించే తినుబండరాలు నాణ్యత లేకపోవడం, నీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో థియేటర్ యాజమాన్యాన్ని మందలించారు. వారం రోజుల్లోగా పరిస్థితుల్లో మార్పు రాకపోతే థియేటర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. టిక్కెట్ల ధరలు పెంచడంపై ఉన్న శ్రద్ధ ప్రజారోగ్యంపై పెట్టకపోవడం సరికదన్నారు.

సన్మానం

నేరడిగొండ: నూతనంగా ఉపాధ్యాయ, పీఆర్, ఐటీడీఏలో ఉద్యోగం పొందిన పలువురిని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాజ్, ఎంపీవో లక్ష్మణ్‌లు సన్మానించారు. బోరిగాం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న కిషోర్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. పీఆర్ ఏఈగా రాథోడ్ దినేష్ కుమార్, ఐటీడీఏ ఏఈఈగా సందీప్‌లు ఉద్యోగాలు సాధించడంతో వారిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ టీఏలు, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని కొర్టికల్ గ్రామంలో ఇటీవల ఇరువర్గాల వారు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో బీఆర్‌ఎస్ నాయకులు తిత్రే మేర్‌సింగ్‌కు గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్ సింగ్, సాబ్లే ప్రతాప్ సింగ్‌లు కొర్టికల్ గ్రామానికి వెళ్లి మేర్‌సింగ్‌ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

లోకేశ్వరం: మండలంలోని పంచగుడి, మొహళ, లోకేశ్వరం, మన్మద్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను లోకేశ్వరం పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు ప్రారంభించారు. నాయకులు భాస్కర్‌రెడ్డి, మగ్గి భోజారెడ్డి, మారుతి అప్ప, సాయారెడ్డి, గంగాధర్, భూమన్న, శంకర్‌పటేల్ ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వాలేగాంలో గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బీ గ్రేడ్ ధాన్యానికి రూ.2300 ధర చెల్లిస్తున్నామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ రమణారెడ్డి, సీఈఓ రాజేందర్, గ్రామస్తులు మాధవ్ రావుపటేల్, లక్ష్మణ్, నవీన్ తదితరులు ఉన్నారు.

ఏవోగా ఎంపిక



రాథోడ్ మనీషా

కుభీర్: మండలంలోని దావుజీనాయక్ తండాకు చెందిన రాథోడ్ మనీష వ్యవసాయాధికారి (ఏవో)గా ఎంపికయ్యారు. 2022లో ఏవో ఉద్యోగానికి పరీక్ష రాయగా.. 2023లో వచ్చిన ఫలితాల్లో మనీషా కొలువుకు ఎంపికైంది. ఇన్నిరోజులు పెండింగ్‌లో ఉంచిన ప్రభుత్వం ఇటీవల మనీషకు పోసింగ్ ఇచ్చి తానూరు మండలానికి ఏవోగా కేటాయించింది. దీంతో బుధవారం మనీషా బాధ్యతలు స్వీకరించారు. ఆమె తండ్రి శంకర్ సోన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా, భర్త దిలీప్ ఓ ప్రైవేటు ఉద్యోగి. భర్త, తండ్రి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు మనీషా తెలిపింది. ఆమెను పలువురు గిరిజన నాయకులు అభినందించారు.

గోదావరి పరీవాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖానాపూర్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిండుకుండలా మారిందని.. ఎగువ నుంచి వస్తున్న నీటి ప్రవాహం దృష్ట్యా గోదావరి నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సారెస్పీ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలిన నేపథ్యంలో జాలర్లు, ఇతరులు గోదావరి వైపు వెళ్లవద్దని సూచించారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



టీకా వేస్తున్న ఇన్‌చార్జి పశువైద్యాధికారి

బేల: రైతులు పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి కాంబ్లే సిద్ధార్థ అన్నారు. గురువారం మండలంలోని జూనోని, దహెగాం, తదితర గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవులు, ఎద్దు, గేదెలు, పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది అశోక్, పుసాం రితేష్, రైతులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం



మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మార్కెట్ చైర్మన్, నాయకులు

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామం వద్ద నూతన బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3 కోట్ల 30 లక్షల నిధులు మంజూరు చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం మంత్రి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ధన్నూర్ గ్రామానికి గతంలో వచ్చిన మంత్రి ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నారని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంటి, వినయ్ రెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్‌దే



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

బేల: భారీ వర్షాలతో పెన్‌గంగ బ్యాక్ వాటర్‌తో పంటలు నష్టపోయిన బాధిత రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి అన్నారు. గురువారం నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం విడుదల చేసిన సందర్భంగా మండలంలోని బెదోడ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఆదిలాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు రైతులతో క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్‌లో పెన్‌గంగ పరివాహక ప్రాంతంలో పంటలు నష్టపోయిన బాధిత రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ.10వేల చొప్పున మండలం మొత్తంగా రూ.86.90 లక్షలు నిధులు విడుదలై, బాధిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నాక్లే రాందాస్, మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, సవాపురే విలాస్, గావుండే ఘణేశ్యాం, మడావి చంద్రకాంత్, బొక్రే శంకర్, గోడే అవినాష్, ఠాక్రే విపిన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



జయంతి వేడుకల్లో పాల్గొన్న సంఘం సభ్యులు

జైనథ్: మరాఠి శివ గంగపుత్ర సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని పిప్పర్‌వాడ గ్రామంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్రులు గ్రామంలోని రామాలయం, ఆంజనేయస్వామి, పోచమ్మ తల్లి, మహాశివుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని నది వద్దకు వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. సభ్యులు మాట్లాడుతూ ఆది కవిగా పిలువబడే వాల్మీకి మహర్షి బోయవాడు కావడం తమ సంఘానికి చాలా గర్వంగా ఉందన్నారు. వాల్మీకి గారి చరిత్రను గురించి స్థానికులకు వివరించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: నార్నూర్ మండలంలోని మరపగూడ గ్రామానికి చెందిన పేద విద్యార్థి పూసం అశోక్ సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు. పేదరికంతో ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితిని గుర్తించిన గ్రామానికి చెందిన అభిమాన్యు, పీఆర్టీయూ నాయకులు అండగా నిలిచారు. రూ. లక్ష ఆర్థిక సాయం గురువారం కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ కుమార్, నాయకులు స్వామి, రాజు, రవీందర్ రెడ్డి, భాస్కర్, పెందూర్ దీపక్, మెస్రం లింగు, తొడసం నాగోరావ్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న సభ్యులు

ఆదిలాబాద్‌టౌన్: క్యాన్సర్‌తో బాధపడుతున్న రాథోడ్ మీరాకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. గురువారం ఆదిలా బాద్ పట్టణంలోని భాగ్యనగర్‌కు చెందిన ఆమె హిందీ హైస్కూల్‌లో పారిశుధ్య కార్మికురాలిగా పనిచేశారు. క్యాన్సర్ బారిన పడడంతో ఆమె నివాసానికి వెళ్లి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వ సుధ ఫౌండేషన్ సభ్యులు భూపతి రెడ్డి, నారా యణ, వెంకట రామరాజు, టీయూటీఎఫ్ నా యకులు దేవన్న, శ్రీకాంత్, జలందర్‌రెడ్డి, సంజయ్, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఖానాపూర్: విద్యార్థుల బోధన బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్‌తో ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు చేపట్టిన నిరసన నాలుగోరోజుకు చేరింది. గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నంగా నిరసన తెలిపారు. అధ్యాపకులు భూమి రవికుమార్, ఇనుముల స్వామి, రాజు, గోవింద్, గంగయ్య, శంకర్, వంశీ, రాజ్‌కుమార్ గౌడ్, శ్రీధర్‌గౌడ్, అశోక్, నవీన్, కమల్‌రాజ్ ఉన్నారు.

కుంటాల: రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని టీపీడీపీఎంఏ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోయ సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, సిందే జానకీరాం పేర్కొన్నారు. కల్లూరులో అంబేద్కర్ విగ్రహానికి వినపత్రం అందించి నిరసన తెలిపారు.

నిర్మల్‌టౌన్: పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం నిర్మల్‌లోని టీజీవీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కళాశాలల నిరవధిక సమ్మెతో విద్యార్థులకు తరగతులు కొనసాగడం లేదని తెలిపారు. పట్టణ కోకన్వీనర్ మిథున్, కిరణ్, బన్నీ, సంతోష్, సంపత్, సాయి, సజన్, తదితరులు ఉన్నారు.